# వానముద్దు



లవ్ స్టోరీ

గాంధీ బస్సులో కూర్చున్నాడే గానీ అతని ఆలోచనలన్నీ తను చేరుకోబోయే ఊరు గురించి, ఆ ఊరులోని తన చిన్ననాటి ప్రియురాలు భారతి గురించి సాగుతున్నాయి. చిన్నప్పట్నించీ గాంధీ, భారతీ స్నేహితులు. ఇంటర్‌మీడియట్ వరకు కలిసి చదువుకున్నారు.

తర్వాత గాంధీ, ఎంసెట్‌లో రాంకు తెచ్చుకుని ఇంజనీరింగ్ చదివి ఇంజనీర్ అయ్యాడు. ఆ ఊర్లోనే ఉద్యోగం వచ్చింది.

'చిన్నప్పుడు బడి ఎగ్గొట్టి గోదారి గట్టుకి వెళ్ళటం, తను ఈత కొడుతుంటే భారతి పువ్వులూ, కాగితాలూ వేసి తెమ్మనటం..., కాలేజీ కొచ్చాక తోటలోంచి దొంగతనంగా తెచ్చిన మావిడి కాయలు ఇద్దరూ కలిసి తినటం...ఎంత సరదాగా గడిచాయా రోజులు!' బస్సు ఆగటంతో గాంధీ ఆలోచనల్నించి తేరుకుని చూసాడు. తను దిగాల్సిన ఊరే. బేగ్, సూట్‌కేస్ తీసుకుని దిగాడు. శీతాకాలం కావటం వలన బాగా చలిగా వుంది. వాచ్ చూసుకున్నాడు, ఆరు గంటలైంది. సిగరెట్ వెలిగించుకుని ఇంటివైపు నడిచాడు. గాంధీ ఆలోచనలన్నీ భారతి గురించే,

రచయిత చిరునామా:
దేశరాజు రవికుమార్
శెగిడివీధి
మందస–532 242
శ్రీకాకుళం జిల్లా

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

# KARATE



# AFFILIATE

## YOUR KARATE DOJO

WITH OKINAWA MARTIAL ARTS ACADEMY

ప్రపంచ కరాటే అసోసియేషన్‌కి ప్రాతినిధ్యం వహించు ఏకైక సంస్థ అయిన ఒకినావా మార్షల్ ఆర్ట్స్ ఎకాడమీకి మీ యొక్క కరాటే సంస్థలను అనుభందంగావించండి.

ఏదైనా బెల్టు కలిగి ఉన్నట్లయితే గ్రాండ్ మాస్టర్ శ్రీ శ్రీనివాసన్ గారి ఆధ్వర్యంలో వివిధ బ్లాక్ బెల్టు డిగ్రీ పరీక్షల కొఱకు ప్రత్యేక శిక్షణ పొందవచ్చు

వివరాలకు వ్రాయండి

**OKINAWA MARTIAL ARTS ACADEMY**

YWCA Marredpally Rd
Secunderabad-500 026


భారతి నన్ను చూస్తే గుర్తు పడుతుందో లేదో, తను వస్తున్నట్టు ఉత్తరం వ్రాసాడు. ఎదురు చూస్తుంటుందేమో?

"నన్నూ చూడగానే చిననాటి చనువు చూపేనో...

వా దరికి దూకునో...

తానలిగి పోవునో...కనులార చూదము...

పల్లెకి పోదాం..."

చిన్నగా ఈల వేసుకుంటూ హుషారుగా ఇంటికి చేరుకున్నాడు.

ఇంట్లో వాళ్ళ కుశల ప్రశ్నల నించి తప్పించుకుంటూ డ్రెస్ మార్చుకుని బ్రష్ తీసుకుని పెరటి వైపు నడిచాడు.

భారతీ వాళ్ళది ప్రక్క ఇల్లే. గాంధీ వాళ్ళింటికీ, భారతి వాళ్ళింటికీ మధ్యలో చిన్న మట్టి గోడే అడ్డం. గాంధి గోడ మీంచి చూసేసరికి భారతి నూతి దగ్గర నీళ్ళు తోడుతూ కనిపించింది.

గాంధీ చిన్న బెడ్డ తీసి భారతికేసి కొట్టాడు. భారతి విసురుగా వెనక్కి తిరిగి చూసింది. గాంధీని చూడగానే ఆశ్చర్యంగా అలా నిలబడి పోయింది. గాంధీ ఏం మాట్లాడలేక చూస్తూ నిలుచున్నాడు.

కొంచెం సేపటి తరువాత భారతి నెమ్మదిగా అడిగింది.

"ఎప్పుడొచ్చావ్?"

"ఇప్పుడే అరగంటవుతుంది."

"నీ గురించి మీ అమ్మగారంతా చెప్పారు. నువ్వు చాలా లక్కీ."

"నువ్వేం చేస్తున్నావ్?"

"ఏం చేస్తాను, ఇంటర్ కాగానే చదువాపేసాను"

"ఎంత పెద్దదానివైపోయావ్, అప్పుడే చీరలు కట్టేస్తున్నావ్"

"నువ్వు మాత్రం చిన్న పిల్లాడిలా వుండిపోయావా"

"సరే గానీ, ఓ సారి మా ఇంటికి రాకూడదూ, నీతో మాట్లాడాల్సింది చాలా వుంది"

"ఏమిటో అంత విశేషం"

"మన పెళ్ళి గురించే"

భారతి సిగ్గుగా తల వంచుకుని "ఇప్పుడా, ఇప్పుడు చాలా పనుంది" అంది.

"పోనీ, సాయంత్రం ఆరుకి, ఇంటికి కాదు. కాలువ గట్టుకి...ఓణీలో రావాలి."

"అలాగే"

"తప్పకుండా రావాలి. ఎదురు చూస్తుంటాను."

"నీ కంటే ముందే వస్తాగా" అంటూ బిందె తీసుకుని నవ్వుతూ వెళ్ళిపోయింది.

* * *

సాయంత్రం అయిదున్నరయింది. భారతి కాలువ గట్టుకి బయలు దేరింది. ఆకాశం అంతా నల్లని మబ్బులు పరుచుకున్నాయి. వర్షం వచ్చేట్టుంది. భారతి కాలువ గట్టుకి చేరుకుని కాలువకి దగ్గరగా కూర్చుంది.

పక్కన పిల్ల కాలువ, పచ్చని పచ్చికపై ఆమె. ఎర్ర పరికిణీపై మల్లెపూవు లాంటి తెల్లని ఓణీ వేసుకుంది. అప్పుడు ఆమెని చూస్తే అప్పుడే కొలనులో విచ్చుకున్న కలువలా వుంది. ఆమె తలలోని చేమంతి ఆమె శరీరం రంగుతో పోటీ పడుతోంది. ఆ అద్భుత సౌందర్య దృశ్యాన్ని చూడటానికి కాలవలోని చేప పిల్లలు నీటిలోంచి పైకి ఎగురుతున్నాయి. ఆమెని స్పృశించటమే భాగ్యమనుకున్న పిల్లగాలి ఆమె ముంగురులని సవరిస్తూ ముందుకు సాగింది.

ఆమె నయనాలు ఆత్రంగా అతని కోసం వెదక సాగాయి.

దూరంగా గాంధీ కనిపించాడు. అతనికి స్వాగతం చెబుతున్నట్టుగా పొలంలోని పైరు నెమ్మదిగా వంగి ఊగుతోంది. అతను దగ్గరవుతున్న కొద్దీ ఆమెలో అదోరకమైన సిగ్గు ఆవరించసాగింది.

అతనిని చూసిన ఆమె తల వంచుకుని చిర్నవ్వు నవ్వింది.

చల్లటి గాలి ఆమె శరీర పరిమళాన్ని అతనికి అందించింది.

కాలువలో వారి నీడలు వెండి కాన్వాసుపై కలువ పువ్వు కుంచెతో వెన్నెల రంగులో ముంచి వేసినట్లుగా కౌగిలించుకుంటున్నాయి.

తామర రేకుల్లాంటి ఆమె కళ్ళు అతన్ని తడిమాయి.

ఆమె ముంగురులు కవితల్ని వ్రాసాయి.

అతని గొంతు కమ్మగా వాటిని గానం చేసింది.

గాంధీ తన భుజాల చుట్టూ చేతులు వేసి దగ్గరగా తీసుకుంటుంటే వారించాలనుకుంది. కానీ సాధ్యం కాలేదు. ఆకాశం పెద్దగా ఉరిమింది. వాన కురవ సాగింది. ఇద్దరూ అలా దగ్గరగా నిలబడి వున్నారు. గాంధీ నెమ్మదిగా ఆమె పెదవులపై ముద్దు పెట్టుకున్నాడు. వాన పెద్దదైంది.

●


కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్